## క్లుప్తంగా

### అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి



**దామరగిద్ద:** మండలంలోని గడిమున్కన్‌పల్లి మాజీ సర్పంచ్ సుభాష్‌పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తు మండల ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్, మండల నాయకులు ఈదప్ప, మొగులప్ప సమక్షంలో ఎస్ఐ రాజుకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని బుధవారం మండల సంఘం అధ్యక్షుడు మొగులప్ప అధ్యక్షతన ముదిరాజ్ సంఘం నాయకులు సమావేశమై మాట్లాడారు.. గ్రామంలో జరిగిన గొడవకు సుభాష్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన తప్పుడు సమాచారంతో పోలీసులు కేసునమోదు చేయడం సరికాదన్నారు. ముదిరాజ్ నాయకులు కొనంగేరి హన్మంతు, లక్ష్మణ్, మాణిక్యప్ప, తిప్పన్న, తిరుపతి, వన్నాడ చంద్రకాంత్, నీటి వెంకట్రాములు, బాల్‌రాజ్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### చర్యలు తీసుకోవాలి



**మరికల్:** అధికారులు అనుమతి లేకుండా ఎలిగండ్ల శివారులోని తిమ్మన్‌కుంట తూము తెరిచి నీటిని కిందకు వృథాగా వదిలేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం తహసీల్దార్ జమిల్, ఎస్ఐ మురళికి వినతి పత్రాలను అందజేశారు. ఇందుకు స్పందించిన ఈ విషయంపై తహసీల్దార్ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు.. ఘటన స్థలానికి వెళ్లిన ఆర్ఐ సుధాకర్‌రెడ్డి చెరువు నుంచి వృథాగా పోతున్న నీటిని నష్టపోయిన పంటలను పరిశీలించారు. చెరువులోని నీళ్లను వదిలిన వారిపై కేసులు నమోదు చేయాలని ఎస్ఐకి సూచించారు. రాములు, చంద్రాయుడు, రాము, మోహన్, గోవర్దన్, కుర్మప్ప, చెన్నకేశవులు, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

### డ్రెయినేజీ నిర్మాణానికి స్థల పరిశీలన



**మరికల్:** మండల కేంద్రంలోని హనుమాన్‌వాడలో రోడ్డుపై పారుతున్న మురుగునీటి కోసం బుధవారం డ్రెయినేజీ నిర్మాణానికి కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డితోపాటుకాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్‌రెడ్డి పరిశీలించారు. కాలనీవాసులు అంటువ్యాధుల పడకుండా డ్రెయినేజీ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వీరన్న, సూర్యమోహన్‌రెడ్డి, హరీష్, శ్రీకాంత్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

### పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు



**కృష్ణా:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదును ఆ సంఘం జిల్లా కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు.. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయ సమస్యలన్ని కూడా తమ సంఘం ఆధ్వర్యంలో పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జీహెచ్ఎం కిషోర్‌కుమార్, ఉపాధ్యాయులు శేఖర్, శివరాజ్, నాగరాజు, గణేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### అస్తవ్యస్తంగా జూరాల ప్రాజెక్టు రహదారి

**అమరచింత:** ఉమ్మడి జిల్లాకే వరప్రదాయినిగా ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు రహదారి అధ్వాన్నంగా తయారైంది. ప్రాజెక్టుకు వెళ్లే బీటీ రహదారితో పాటు ప్రాజెక్టుపై గుంతలు పడటంతో ప్రయాణం ఇబ్బందిగా మారినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు, పర్యాటకులు ఆరోపిస్తున్నారు. 13 ఏళ్ల నుండి ప్రాజెక్టు రహదారిపై మరమ్మతు చేపట్టని పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రతి వర్షాకాలంలో రహదారి దెబ్బతిని గుంతలు ఏర్పడటంతో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు. దీనికి తోడు ప్రాజెక్టుపై నుంచి భారీ వాహనాలకు అనుమతి లేకున్నా రాకపోకలు కొనసాగుతుండటంతో రహదారి మరింత దెబ్బతినే స్థాయికి చేరుకుంది.బల్బులను వెలిగించాలని పలు మార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే వారే కరువయ్యారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులతో పాటు బల్బులు బిగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



కోస్గిలో..



నారాయణపేటలో మండపం వద్ద పూజలు చేస్తున్న నాయకులు

# నిమజ్జనానికి తరలిన గణనాథులు

**నారాయణపేట రూరల్ :** మండలంలోని కొల్లంపల్లిలో ప్రతిష్ఠించిన వినాయకులకు ఐదురోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక వాహనంలో శోభాయాత్రగా పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. మహిళలు కోలాటం, యువకులు నృత్యాలు చేస్తూ బాజాబజంత్రీలతో చెరువుకు తరలించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో జలప్రవేశం చేయించారు.

**గణేశ్ మండపాల్లో అన్నదానం**

పట్టణం, మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు ఐదోరోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పలువురు మండప నిర్వాహకులు బుధవారం మధ్యాహ్నం భక్తులకు పెద్ద సంఖ్యలో అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**ధన్వాడ:** గత ఐదురోజులుగా పూజలు అందుకున్న గణపయ్యను పలు మండపాల నిర్వహకులు నిమజ్జనం చేశారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక వాహనంలో శోభాయాత్రగా మండంలోని పుర వీధుల గుండా ఊరేగించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో జలప్రవేశం చేయించారు.

**మండపాలకు రూ. 1.67లక్షల అందజేత**

**మరికల్:** మండలంలోని వినాయక మండపాలకు నర్సింహులు అనే వ్యాపారి రూ.1.67 లక్షలను బుధవారం మండప నిర్వాహకులకు అందజేశారు. గతేడాది హనుమాన్‌వాడ గణేష్ వేలం పాడిన లడ్డుకు రూ. 75 వేలు, అశోక్‌నగర్ గణపతి వద్ద వేలం పాడిన లడ్డుకు రూ.92 వేలు కలిపి ఇరువురి మండప నిర్వాహకులకు నగదును అందజేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో రఘు, రమేష్, హన్మిరెడ్డి, చింటు పాల్గొన్నారు.

**మరికల్:** మండల కేంద్రంలో ఐదురోజుల పాటు పూజలు అందుకున్న గణేశుడు బుధవారం భక్తి శ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. ట్రాక్టర్లపై ఊరేగింపుగా తీసుకెళ్లిన విగ్రహాల ఎదుట విద్యార్థులు, యువకులు భజన చేస్తు బండర్‌పల్లి వాగులో నిమజ్జనం చేశారు.



కొల్లంపల్లిలో వినాయకుడి శోభాయాత్ర..



కొల్లంపల్లిలో అన్నదానం



ధన్వాడలో..



మరికల్‌లో

## సామాజిక తనిఖీలో వెలుగు చూసిన పొరపాట్లు

**దామరగిద్ద:** ఉపాధిహామీ పథకంలో భాగంగా 2023 ఏప్రిల్ నుంచి 31మార్చి 2024 వరకు చేపట్టిన పనులపై చేపట్టిన 14 విడత సామాజిక తనిఖీ బహిరంగా సభ ప్రజా సిబ్బంది చేసిన పొరపాట్లు వెలుగు చేశాయి. గతేడాది కాలంలో 3.93 కోట్ల నిధులతో జరిగిని వివిధ పనుల్లో 3.60 లక్షల వేజ్ పేమెంట్స్, 33లక్షల మెటీరియల్ నిధులు, ఖర్చుపై తనిఖీ బృందాలు చేపట్టిన తనిఖీ వివరాలను మంగళవారం జరిగిన ప్రజావేదికలో వెల్లడించారు. ఉపాధిపనుల నిర్వహణ, కొలతలు, చెల్లించిన డబ్బులు, మాస్టర్‌ల నిర్వహణలో లోపాలు, వంటి వాటిలో జరిగిన పొరపాట్లతో సిబ్బందికి రూ. 2.59 లక్షలు జరిమానా విధించారు. పలువురికి సోకాజ్ నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్ప, విజిలెన్స్ అధికారి రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, క్యూసీ చంద్రారెడ్డి, ఎంపీడీఓలు సాయిలక్ష్మి, శ్రీధర్, ఎస్ఆర్‌పీ బాలునాయక్, డీఆర్‌పీలు, ఏపీఓ జయమ్మ, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.



సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో అధికారులు

## దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం చేయూత

**నర్వ:** దివ్యాంగులు ఇతరుల సహాయం లేకుండా తమ అవసరాలను తీర్చుకునేలా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని పారాలీగల్ వలంటీర్ హాజమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ సెంటర్‌లో జిల్లా న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగజన్, కౌశల్ వికాస్, దివ్యాంగజన్ రోజ్‌గార్ సేవ పవర్స్, అనే అంశాలపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హస్తకళలు, ఇతర వస్తువులు రూపొందించే కార్మికులు మన భారత దేశంలో సంప్రాదాయంగా పనిచేస్తున్నారన్నారు. దివ్యాంగుల హక్కులు, బాధ్యతల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పారాలీగల్ సర్వీసెస్ వలంటీర్ హాజమ్మ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హాజమ్మ

## ప్రభుత్వ పాఠశాల తనిఖీ

**మాగనూర్:** మండల కేంద్రంలోని జెడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఎంపీడీఓ రహ్మాతుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఆయన కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పకుండా పాటించేలా చూసుకోవాలని ఎస్ఓ రాధికకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**ధన్వాడ:** మండలంలోని గోటూర్ పంచాయతీని బుధవారం ఎంపీడీఓ సాయిప్రకాష్ తనిఖీలు చేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ రహ్మాతుద్దీన్

## రోడ్డు మరమ్మతు చేపట్టాలి..

**మక్తల్:** మండలంలోని కాట్రెవ్‌పల్లికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న ఇటుక బట్టీలకు వెళ్లే లారీలతో రహదారి అస్తవ్యస్తంగా తయారైందని మరమ్మతు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. అనంతరం తహసీల్దార్ సతీస్‌కుమార్, ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి దీక్ష వద్దకు చేరుకుని 20రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. తిరుపతి, నర్సింహులు, మద్దిలేటి, చంద్రశేఖర్, రాయప్ప, మునిస్వామి, రాజు, గడ్డం కురుమయ్య, శివరాజ్, నర్సింహ, దండు నర్సింహ పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న గ్రామస్తులు

# అటవీ అమర వీరులకు నివాళి

**నారాయణపేట రూరల్:** అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో వేడుకలను నిర్వహించారు. జిల్లా అటవీశాఖ అధికారి వీఎస్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అటవీ అమరవీరులకు పుష్పగుచ్ఛంతో నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అటవీ క్షేత్ర అధికారి వంశీకృష్ణ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న అటవీశాఖ అధికారులు

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**మక్తల్:** కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వద్ద కార్మికులు నిరసన వ్యక్తంచేశారు. వారు మాట్లాడుతూ.. ఐదునెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వినితకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నర్సింహా, బాల్‌రాజ్, ఓబులమ్మ, నర్మద, జములమ్మ, లక్ష్మి, పవన్, భీమేష్ పాల్గొన్నారు.

## నష్ట పరిహారం చెల్లించాలి



**ఊట్కూరు:** భారీవర్షాలకు పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాల ని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటరాంరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బిజ్వార్, పెద్ద జట్రం తదితర గ్రామాల్లో సీపీఎం బృందం ఆధ్వర్యంలో పంటపొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధిక వర్షాలతో పత్తి, కంది తదితర పంటలు దెబ్బతిన్నాయని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం పంట నష్టాన్ని అంచన వేయించి బాధిత రైతులకు వెంటనే పంట నష్టపరిహారం అందించాలన్నారు. శివప్పగౌడ్, శంకర్, రాజు, కత్తలప్ప పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న మహిళ పోలీస్‌కు సన్మానం

**మరికల్:** మండల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తు బదిలీపై నారాయణపేటకు వెళ్లిన మహిళ పోలీస్ సుశీలమ్మను బుధవారం ఎస్ఐ మురళి సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఎల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేవాకిటి శ్రీహరికి వినతి పత్రానిస్తున్న ఉపాధ్యాయులు

**మరికల్:** మండలంలోని జిన్నారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణం కోసం ఉపాధ్యాయులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రానిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే జిన్నారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు ఉపాధ్యాయులు సక్రమంగా వచ్చి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని వారికి సూచించారు. మౌళిక సదుపాయలు ఉన్నాయా? లేదా అనే విషయన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య, చంద్రశేఖర్, సూర్యమోహన్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు షేర్ సర్టిఫికెట్ల పంపిణీ

**నారాయణపేట రూరల్:** మండలంలోని కోటకొండలో అభిరామి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ యాదగిరి హాజరై సభ్యులకు షేర్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్ సెక్టార్ స్కీం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతు సంఘాలు ఏర్పాటుచేసి నాబార్డ్ సాయంతో రైతులకు ఎంతో సహకారం అందిస్తుందన్నారు. రైతులు తమవాటా ధనం రూ. వెయ్యి చెల్లించి సభ్యులుగా చేరితే సమానంగా ఒక్కొక్క సభ్యుడికి రూ. వెయ్యితో మొత్తం రూ.15 లక్షలను సంఘం ఖాతాలో జమ చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు ఉత్పత్తిచేసిన ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చేవిధంగా చూడాలని కోరారు. మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ కెంచి శ్రీనివాస్, శివకృష్ణ, శ్రీనివాస్, డైరెక్టర్లు వేపూరి నర్సిరెడ్డి, నర్సింహులు, సీఈఓ వెంకటయ్య, అశోక్, హనుమమ్మ పాల్గొన్నారు.



రైతులకు సర్టిఫికెట్లు అందిస్తున్న సంఘం చైర్మన్ యాదగిరి

## మండపాల్లో బాంబ్‌స్క్వాడ్ బృందం తనిఖీలు

**కోస్గి:** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలో ప్రతిష్ఠించిన వినాయక మండపాల్లో బుధవారం బాంబ్‌స్కాడ్ బృందం, డాగ్ స్కాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేక బృందాలు మండపాల్లో తనిఖీలు నిర్వహించడంతోపాటు పరిసర ప్రాంతాలను సైతం పరిశీలించారు. వినాయక ఉత్సవ సమితి పోలీస్ శాఖకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. పోలీసు శాఖ ముందస్తు శాంతి భద్రత చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.



తనిఖీలు చేస్తున్న బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందం

# ‘రుణమాఫీ’ ధర్నాకు తరలి రావాలి

**మద్దూరు:** షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 13న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నా కరపత్రాన్ని బుధవారం మండలంలోని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అంజిలయ్యగౌడ్, నాయకులు అశోక్, హన్మంతు, కేశవులు, శంకర్ విడుదల చేశారు. ఈ ధర్నాకు మండలం నుంచి అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

**మాగనూర్:** అర్హులైన రైతులకు పంటరుణమాఫీ చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 13న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే రైతుధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యుడు పుంజనూర్ ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో రైతు ధర్నా కరపత్రం విడుదలచేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు భరత్‌కుమార్, వాకిటి వెంకటయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

**దామరగిద్ద:** అకాల వర్షాలతో పత్తి తదితర పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకుడు అంజిలయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని దేశాయ్‌పల్లి తదితర గ్రామాల్లో పంటనష్టాన్ని పరిశీలించారు. కార్యక్రమానికి రైతులు హాజరు కావాలని కోరారు.



మద్దూర్‌లో కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**కోస్గి:** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని సర్జఖాన్‌పేట జెడ్పీ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం కృష్ణగౌడ్ అన్నారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన మండలస్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన వారికి బహుమతుల అందించారు. మండల పరిధిలోని పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా కబడ్డీ సీనియర్ విభాగంలో మీర్జాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు విజయం సాధించారు. సర్జఖాన్‌పేట విద్యార్థులు అండర్–17బాలుర వాలీబాల్‌లో విన్నర్స్‌గా, బాలికల విభాగంలో రన్నర్స్‌గా నిలిచారు. అండర్–14బాలుర విభాగంలోనూ విన్నర్స్‌గా నిలిచారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పలు పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న జీహెచ్ఎం

## సహాయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడిగా ఆధిత్యపరాశ్రీ

**ఊట్కూరు:** బిజ్వార్‌లోని అంబత్రయ శ్రీ శక్తిపీఠం పీఠాధిపతి ఆధిత్యపరాశ్రీ స్వామిని బుధవారం సహాయ ఫౌండేషన్ జాతీయ అధ్యాత్మిక గౌరవ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టంకరి శివప్రసాద్‌యాదవ్ తెలిపారు. అంబత్రయ క్షేత్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వామీజీని జాతీయ ఆధ్యాత్మిక గౌరవ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడంతో సమాజానికి ఎంతోమేలు జరుగుతుందన్నారు. అనంతరం ఆధిత్యపరాశ్రీకి నియామక పత్రం అందించి శాలువాతో సన్మానించారు. సభ్యులు కురుమయ్య, సునీల్, హన్మంతురావు, కేశవ్, డా బసవరాజు పాల్గొన్నారు.



స్వామిజీకి నియామక పత్రాన్నిస్తున్న సభ్యులు

## పంచాయతీ కార్యదర్శికి వినతి

**మాగనూర్:** మండలంలోని ప్రభుత్వ జెడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీకి అడ్డంగా కొందరు ఇష్టానుసారంగా వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు ఇబ్బందులు కల్గిస్తున్న వారిపై చర్యలు తీసుకుని అక్కడ నుంచి అక్రమ డబ్బాలను తొలగించాలని బుధవారం పంచాయతీ కార్యదర్శికి తిమ్మప్పకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు సా యికేత్, అమ్రేష్, నమ్ము, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ముగిసిన హిందీ ప్రచార సమితి పోటీలు

**నారాయణపేట రూరల్:** పట్టణంలోని హిందీ ప్రచార సమితిలో రెండురోజులుగా నిర్వహిస్తున్న సాంస్కృతిక పోటీలు బుధవారం ముగిశాయి. హిందీ దివస్ ను పురస్కరించుకొని పాఠశాల, కళాశాల విద్యార్థులకు వేర్వేరుగా క్విజ్, పాటల పోటీలను ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆయా పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15న నగదు బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో హిందీ ప్రచార సమితి కార్యదర్శి అమర్నాథ్ కాంబ్లె, సభ్యులు సుఖ్ దేవ్, ఉపాధ్యాయులు దత్తాత్రేయ, శంకర్, హెచ్.నర్సింహ, అరవింద్, బాలకృష్ణ, విజయలక్ష్మి, అనురాధ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యార్థులకు క్విజ్‌పోటీలు